**278వ అధ్యాయం**

# ٢٧٨ ـ بَابُ النَّهْيِ عَنِ الْمَنِّ بِالْعَطِيَّةِ وَنَحْوِهَا

## కానుకలు వగైరా ఇచ్చి తర్వాత దెప్పి పొడవరాదు

قَالَ اللهُ تَعَالَى: ﴿ يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوا۟ لَا تُبْطِلُوا۟ صَدَقَٰتِكُم بِٱلْمَنِّ وَٱلْأَذَىٰ ﴾ [البقرة: ٢٦٤]. وقَالَ تَعَالَى: ﴿ ٱلَّذِينَ يُنفِقُونَ أَمْوَٰلَهُمْ فِى سَبِيلِ ٱللَّهِ ثُمَّ لَا يُتْبِعُونَ مَآ أَنفَقُوا۟ مَنًّا وَلَآ أَذًى ﴾ [البقرة: ٢٦٢].

దివ్యఖుర్ఆన్‌లో అల్లాహ్ ఇలా సెలవిచ్చాడు:

"విశ్వసించిన ఓ ప్రజలారా! మీరు దెప్పిపొడిచి, గ్రహీత మనసును గాయపరచి మీ దాన ధర్మాలను వృథా చేసుకోకండి." *(బఖర: 264)*

"అల్లాహ్ మార్గంలో తమ ధనాన్ని వ్యయం చేసి, ఆ తర్వాత తమ దాతృత్వాన్ని మాటిమాటికీ చాటుతూ, గ్రహీతల మనస్సును గాయపరచని వారి..," *(బఖర: 262)*

١٥٩٠ ـ وعن أبي ذرٍّ رَضِيَ اللهُ عَنْهُ عن النَّبِيِّ ﷺ قَالَ: «ثَلاثَةٌ لَا يُكَلِّمُهُمُ اللهُ يَوْمَ القِيَامَةِ، وَلَا يَنْظُرُ إِلَيْهِمْ، وَلَا يُزَكِّيهِمْ وَلَهُمْ عَذَابٌ أَلِيمٌ» قَالَ: فَقَرَأَهَا رَسُولُ اللهِ ﷺ ثَلاثَ مَرَّاتٍ. قَالَ أَبو ذَرٍّ: خابُوا وَخَسِرُوا مَنْ هُمْ يا رَسولَ اللهِ؟ قال: «المُسْبِلُ، وَالمَنَّانُ، وَالمُنْفِقُ سِلْعَتَهُ بِالحَلِفِ الكَاذِبِ» رواه مسلم. وفي روايةٍ له: «المسْبِلُ إزارَهُ» يَعْني: المسْبِلَ إزارَهُ وَثَوبَهُ أَسْفَلَ مِنَ الكَعْبَينِ للخُيَلاءِ.

1590. హజ్రత్ అబూజర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: ప్రళయదినాన దేవుడు ముగ్గురు వ్యక్తుల్ని పలకరించడు. వారిని (కారుణ్య దృష్టితో) చూడడు. అఖరికి వారిని పరిశుద్ధుల్ని కూడా చేయడు. పైగా వారి కోసం బాధాకరమైన శిక్ష కాచుకొని ఉంటుంది.

దైవప్రవక్త (సల్లం) ఈ మాటలే మూడు సార్లు అన్నారు. అది విని అబూజర్ (రజి) "అలాంటివారు ఓటమిని చవి చూస్తారు. నాశనమయిపోతారు. దైవప్రవక్తా! అసలు ఎవరు వారు?" అని అడిగారు. అందుకాయన బదులిస్తూ, "అంగవస్త్రాన్ని గిలకల

కన్నా క్రిందికి వ్రేలాడదీసేవాడు, ఉప కారం చేసి దెప్పిపొడిచేవాడు, అబద్ధపు ఒట్లతో తన సరుకును అమ్ముకునే వాడు" అని చెప్పారు. (ముస్లిం)

ముస్లింలోని వేరొక ఉల్లేఖనంలో "తన లుంగీని క్రిందికి వ్రేలాడదీసేవాడు" అని ఉంది. అంటే తన షరాయి, పైజామా లాంటి బట్టల్ని గర్వం కొద్ది క్రిందికి వ్రేలాడదీసేవాడు అని అర్థం.

*(సహీహ్ ముస్లింలోని ఈమాన్ ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

1) దీనిద్వారా తెలిసేదేమంటే షరాయి, పైజామా, ప్యాంటు, లుంగీ తదితర బట్టల్ని కాలి గిలకల కన్నా క్రిందికి వ్రేలాడదీయటం నిషిద్ధం. ఈ ఆదేశం కేవలం పురుషులకు మాత్రమే పరిమితం. ఇందుకు విరుద్ధంగా స్త్రీలు కాలి గిలకలు, పైగా పాదాల వరకూ వస్త్రాన్ని కప్పి ఉంచటం అవసరం. 2) అబద్ధపు ఒట్టు వేయటం ముమ్మాటికీ నిషిద్ధమే. కాని కొనుగోలుదారుణ్ణి మోసగించి తన సరుకు అమ్ముకునే దురుద్దేశ్యంతో అబద్ధపు ఒట్టు వేయటం ఇంకా పెద్ద నేరం. ఎందుకంటే ఇందులో రెండు నేరాలు కలిసి ఉన్నాయి. ఒకటి అబద్ధపు ఒట్టు. రెండోది మోసం.